విశాలాంధ్ర విజయనగరం

పేజి నెం. 8

మంగళవారం 18, జూన్ 2024

పాత బొబ్బిలి యువ సంకల్ప అసోసియేషన్ సభ్యులు గజమాలతో ఘన సన్మానం

విశాలాంధ్ర-బొబ్బిలి: పాత బొబ్బిలి యువ సంకల్ప అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) అఖండ విజయం సాధించి గెలుపొందిన శుభ సందర్భాన్ని పురస్కరించు కొని పాత బొబ్బిలి యువ సంకల్ప అసోసియేషన్ సభ్యులు ఆత్మీయంగా కలిసి గజ మాల, శాలువ పుష్పగుచ్చంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగాపాత బొబ్బిలిలో గత మూడు సంవత్సరములు గా అసోసియేషన్ సభ్యులు చేసిన సేవా కార్యక్రమాలను కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) అభినందించి భవిష్యత్తులో ఉరీరు అభివృద్ధికి తనవంతు సహాయ సహకారములు అందిస్తానని తెలియజేసారు. యువత అందరూ హర్షం వ్యక్తం చేస్తూ నాయన ధన్యవాదములు తెలిపారు.

జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కృషి

రాష్ట్ర చిన్న పరిశ్రమలు సెర్ఫ్ ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-బొబ్బిలి: జిల్లాలో టిడిపి జనసేన బిజెపి సీనియర్లు సూచనలు సలహాలతో జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి కృషిచేస్తానని, రాష్ట్ర చిన్న పరిశ్రమలు సెర్ఫ్ ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేపట్టి జిల్లా మంత్రిగా మొట్టమొదటిసారిగా కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) ఆహ్వానం మేరకు బొబ్బిలి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు కు రాజా ప్యాలస్లో కూటమి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకె రంగారావు, టిడిపి మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మనాయుడు, బిజెపి నాయకులు మరిశర్ల రామారావు నాయుడు, జనసేన పార్టీ నాయకులు గిరడ అప్పలస్వామి లు ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి కొండపల్లికి వీణ అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి కొండపల్లి మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు సలహాలు సూచనలతో అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బొబ్బిలి గ్రోత్ సెంటర్లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని పరిశ్రమల స్థాపన కోసం స్థలాలు తీసుకొని పరిశ్రమల ఏర్పాటు చేయకుండా ఖాళీగా ఉన్న స్థలాలను స్వాధీనం చేసుకొని పరిశ్రమలు ఏర్పాటులో అనుభవం ఉన్న పలు పరిశ్రమలు యాజమాన్యాలు కు అవకాశాలు కల్పించడంలో కృషిచేస్తామని తెలిపారు. కూటమి ఎమ్మెల్యే బేబినాయన, మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు కు బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో పరిశ్రమలకు భుములిచ్చిన వారు పరిశ్రమలో ఉపాధి అవకాశాలు అడిగినందుకు రైతులకు పోలీసులు కేసులు పెట్టి లాఠీదెబ్బలు తిని జైలుకు పంపించారని గ్రోత్ సెంటర్ లో భూములు ఇచ్చిన రైతులకు, స్థానిక ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిం చాలని కోరారు. నియోజకవర్గ పరిధిలో, పార్వతీపురం మన్యం జిల్లా, విజయనగరం ఉమ్మడి జిల్లాలో సుమారు 15 మండలాలు రైతులకు వాణిజ్య పంట చెరుకు రైతులు ప్రధాన సమస్య ఎన్సీయస్ సుగర్ ఫ్యాక్టరీ మూత పడిందని, పరిశ్రమ తిరిగి తెరిపించాలని, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కాక పరిశ్రమలు నడిపించే వారికి అవకాశం కల్పించి చెరుకు రైతులకు న్యాయం చేయాలని కోరారు. అందుకు కెబినెట్ లో సమస్య పై చర్చా సమీక్ష నిర్వహించాలని కోరారు. సమావేశంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మనాయుడు, బిజెపి నాయకులు మరిశర్ల రామారావు నాయుడు జనసేన పార్టీ నాయకులు గిరడ అప్పలస్వామి, టిడిపి పట్టణ అధ్యక్షుడు శరత్, గెంబలి శ్రీనివాసరావు,మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు వెలగాడ హైమావతి, కాకల గోవిందమ్మ,మాజీ కౌన్సిల్ సభ్యులు బీసపు పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరిస్తా

మంత్రి కొండపల్లి

విశాలాంధ్ర-జామి: ఎస్‌కోట నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్ళి తప్పకుండా పరిష్కరిస్తానని రాష్ట్ర సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, సెర్ఫ్, ఎన్ఆర్ఐ సాధికారిత, సంభందిత శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానిక ఎస్‌కోట ఎమ్మెల్యే కోళ్ళలలితకుమారి, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్ దంపతుల ఆహ్వానం మేరకు లక్కవరపుకోటలోని వారి స్వగృహానికి అల్పాహారం విందుకు విచ్చేసారు. మంత్రిగా బాధ్యతలు స్వీక రించి మొదటిసారిగా ఎస్‌కోట నియోజకవర్గం విచ్చేసిన కొండపల్లి శ్రీనివాస్‌కు కోళ్ళ దంపతులతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల ముఖ్యనేతలు ఘనస్వాగతం పలికారు. అల్పాహారం స్వీకరించిన అనంతరం నియోజకవర్గ సమస్యలపై ఎమ్మెల్యే ద్వారా మంత్రికి స్థానికనేతలు వినతిపత్రాలు అందజేసారు. ఈసందర్భంగా కోళ్ళ లలితకుమారి నియోజకవర్గంలోని ముఖ్య సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా కొత్తవలసలోని జిందాల్ పరిశ్రమ మూసివేతతో కార్మికులు రోడ్డున పడ్డారని నివేదించారు. ఇక బొడ్డవరలోని జిందాల్ పరిశ్రమకు ఇచ్చిన భూమిలో కొత్త పరిశ్రమలు ఏర్పాటుతోపాటు పలు సమస్యలను వివరించారు. వినతులు స్వీకరణ అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ వయసులో చిన్న వాడినైనా యువతకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనతో చంద్రబాబునాయుడు తనకు మంత్రిగా అవకాశమిచ్చారన్నారు. జిల్లాలో అందరినీ కలుపుకుని పనిచేస్తానన్నారు. రాష్ట్ర ప్రజలు భయాన్ని వీడి కసితో మాకు ఓటు వేసి మమ్మల్ని గెలిపించారని, జిల్లాలోని అన్ని స్థానాలను గెలిపించారని వారికి సేవ చేసుకునే భాగ్యం మనకు కల్పించారన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఇందుకూరి సుధారాజుతోపాటు గంట్యాడ వైస్ఎంపిపి కొండపల్లి కొండలరావు, ఎస్‌కోట నియోజకవర్గంలోని 5మండలాల నేతలు పాల్గొన్నారు.

గతంలో మద్యం దుకాణాలలో పనిచేసే కార్మికులను కొనసాగించాలి

లిక్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే చంద్రరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: తెలుగుదేశం ప్రభుత్వంలో ఉండే మద్యం దుకాణాలలో పనిచేసే కార్మికులను మరలా కొనసాగించాలని ఏపీ రాష్ట్ర లిక్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే చంద్రరావు అన్నారు. సోమవారం జిల్లా లిక్కర్స్ యూనియన్ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడింది కావున గతంలో మద్యం దుకాణాలలో పనిచేసే వారందరికీ అవకాశం కల్పించాలన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడం వల్ల మేమంతా రోడ్డున పడ్డామన్నారు. గతంలో ఎన్నోసార్లు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎటువంటి సహాయం చేయలేదన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలకు తెలియజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.సత్యనారాయణ, కోశాధికారి ఈఎస్ భరత్, వై కన్నం నాయుడు, చిన్నారావు, పి ఆనంద రావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడులకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్ : కేంద్ర విమానయాన శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారాన్ని పూర్తి చేసుకొని, ఆ శాఖ బాధ్యతలను చేపట్టిన అనంతరం మొదటిసారిగా శ్రీకాకుళం జిల్లాకు విచ్చేస్తున్న కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు సోమవారం విశాఖ విమానాశ్రయం వద్ద విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు ఘన స్వాగతం పలికారు.

డెంకాడ: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర విమాన యాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం శ్రీకాకుళం జిల్లాకు వెళ్తున్న సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండలం పోలిపల్లి భూమాత లేఅవుట్ లో వారికి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్ రావు లు ఉన్నారు.

మంత్రి కొండపల్లికి బేబీ నాయన ఘన స్వాగతం

విశాలాంధ్ర-బొబ్బిలి: రాష్ట్ర చిన్న పరిశ్రమల శాఖ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారల శాఖ,మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు సోమవారం రాజా ప్యాలెస్ లో కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన), టిడిపి మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మనాయుడు లు కలిసి సన్మానం చేసి బొబ్బిలి వీణ ను బహుకరించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మరిచర్ల రామారావు,జనసేన పార్టీ నాయకులు గిరడ అప్పలస్వామి,టిడిపి పట్టణ అధ్యక్షుడు శరత్, వెలగాడ హైమావతి,బీసపు పార్వతి, బొత్స సురేష్, కాకల గోవిందమ్మ, కాకల వెంకట్రావు గెంబలి శ్రీనివాసరావు,టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందనలు తెలిపారు.

ముస్లిం సోదరులకు మాజీ ఎంపీ బెల్లాన బక్రీద్ పండగ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-చీపురుపల్లి : జయనగరం పార్లమెంట్ నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు విజయనగరం మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బెల్లాన మాట్లాడుతూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగనిరతిని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్యఉద్దేశం అని అన్నారు.అన్ని గుణాల కన్నా దానగుణమే ఉత్తమమన్నది బక్రీద్ సారాంశమని,పండుగ సందర్భంగా ఖుర్బానీ ద్వారా పేదలకు ఆహారం వితరణగా ఇస్తా రని ఆయన అన్నారు. హజ్రత్ ఇబ్రహీం త్యాగ నిరతిని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.లి లిత్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగని స్ఫూర్తిగా తీసుకుని సమైక్యతను, సమానత్వాన్ని సాధిద్దాం అని మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ (పెదబాబు) పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం సోదరులు బెల్లాన అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కొండపల్లిని కలిసిన ఇందుకూరి సుధారాణి

విశాలాంధ్ర -శృంగవరపు కోట : రాష్ట్ర మంత్రి కొండ పల్లి శ్రీనివాస రావుని టీడీపీ రాష్ట్ర కార్య దర్శి, ఎస్.కోట వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి స్వగృహంలో మంత్రి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేతో కలిసి వైస్ ఎంపీపీ సుధారాణి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్.కోట మండలంలో పరిష్కరించాల్సిన సమస్యలను స్థానిక ఎమ్మెల్యే లలితకుమారితో కలిసి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర మంత్రి శ్రీనివాసరావును నియోజకవర్గ పరిధిలోని టీడీపీ, జనసేన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.

పలుకు వినిపించేనా..... పరిష్కారం దొరికేనా?

జిల్లాలో ఏ రంగంలో చూసినా సమస్యల స్వాగతం

పరిష్కారదిశగా అడుగులు వేయాలని కోరుకుంటున్న ప్రజలు

విశాలాంధ్ర-విజయనగరం: అసెంబ్లీ సమావేశాలకు ఎమ్మెల్యే లు సిద్ధమవుతున్నారు. శాసన సభలో ప్రమాణ స్వీకారంతో అసెంబ్లీ లో తమ వాణిని విన్పించడానికి సన్నద్ధమవుతున్నారు. విజయ నగరం జిల్లాలోని ఏడు నియోజక వర్గాలలో గెలుపొందిన వారిలో ఆరుగురు టీడీపీకి చెందిన వారుకాగా ఒకరు జనసేనకు చెందినవారు. ఎన్నికైన ఏడుగురిలో నలుగురు తొలిసారిగా అసెంబ్లీ లో అడుగు పెడుతుండడం విశేషం. విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి,బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబీనాయన), గజపతినగరం నుంచి ఎన్నికైన కొండపల్లి శ్రీనివాస్ పూర్తిగా అసెంబ్లీకి కొత్తవారు. మిగిలిన సీనియర్లలో చీపుపల్లి నుంచి ఎన్నికైన కిమిడి కళా వెంకటరావు,ఎస్ కోట నుంచి ఎన్నికైన కోళ్ల లలిత కుమారి, రాజాం నుంచి ఎన్నికైన కోండ్రు మురళి వున్నారు. వీరిలో కిమిడి కళా వెంకటరావు, కోండ్రు మురళి గతంలో మంత్రి పదవులతో పాటు వివిధ పార్టీ పదవులతో సేవలందించిన వారే. ఈ నెల 19న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే కొంతమంది ఎమ్మెల్యేలు సమావేశాల నిమిత్తం బయలు దేరుతున్నారు. మంత్రి వర్గంలో చోటు దక్కని సీనియర్లలో కొందరు ఇప్పటికే అధినేతను కలుస్తూ నామినేటెడ్ పోస్టుల్లో తమ బెర్త్ కన్ఫర్మ్ చేసుకునే ప్రయత్నాలు సాగిస్తున్నారని సమాచారం.జిల్లా కు చెందిన కొండపల్లి శ్రీనివాస్ మంత్రి హెూదాలో సమావేశాలకు హాజరుకానున్నారు.

సమస్యలెన్నో :

మొన్నటి ఎన్నికల సందర్భంలో అభ్యర్థులుగా తమ తమ నియోజక వర్గాలలోని అపరిష్కృత సమస్యలను ప్రజల ముందు ప్రస్తావించడంతో పాటు తమ పరిధిలో పరిష్కారం చూపుతామంటూ హామీలను కూడా ఇచ్చారు. జిల్లాలో కూటమి తరపున పోటీ చేసిన వారంతా విజయం సాధించడంతో అసెంబ్లీ వేదికగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి వుంది. జిల్లా లో భోగాపురం ఎయిర్ పోర్ట్, రామతీర్థ సాగర్,తోటపల్లి ప్రాజెక్ట్ చివరి దశ పెండింగ్ పనులు వంటివెన్నో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా వున్నా యి. జిల్లాలో పారిశ్రామిక రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్క రించి నూతన పరిశ్రమలకు అవకాశం కల్పించాల్సి వుంది .భీమసింగి చక్కెర కర్మాగారం, జూట్‌రంగంలో నెలకొన్న సమస్యలతో పాటు ఫెర్రో అల్లాయిస్ రంగంలో సమస్యలకు పరిష్కార మార్గం వెతకాల్సి వుంది.ఉత్తరాంధ్ర సుజల ప్రవంతి టెండర్ల స్థాయి దాటి ముందుకు సాగిన పరిస్థితి లేదు. విజయనగరం జిల్లా లో 3.94 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఈ ప్రాజెక్ట్ వల్ల ప్రయోజనం కలుగుతుంది.గిరిజన విశ్వ విద్యాలయం, ప్రభుత్వ వైద్య కళాశాల పనులు పూర్తి చేయడం వంటి లక్ష్యాలూ వున్నాయి.జిల్లా లో టూరిజం అభివృద్ధి అంతంత మాత్రమే నన్నది సుస్పష్టం. సాంస్కృతిక రాజధాని గా పేరొందిన విజయనగరం గత వైభవాన్ని కోల్పోయిందన్నది చేదు నిజం. ఇలా విజయనగరం జిల్లా లో ఏ రంగం లో చూసినా సమస్యల స్వాగతం పలుకుతూనే వున్నాయి. పాత కొత్తల మేలు కలయికగా వున్న మంత్రి వర్గం, జిల్లా నుంచి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు అసెంబ్లీ వేదికగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని జిల్లా వాసులు ఆకాంక్షిస్తున్నారు.

రాయితీపై వరి విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర-గుర్ల: ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు రాయితీపై వరి విత్తనాలను మండలంలో గుర్ల రైతు భరోసా కేంద్రంలో సోమవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, ఎంపీపీ పొట్నూరు ప్రమీల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రైతు భరోసా కేంద్రంలో ఎం టియు 1121 రకం వరి విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ తోట తిరుపతిరావు, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్ని సన్యాసినాయుడు, జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ మహేశ్వరరావు, సంచాన సన్యాసినాయుడు, పిల్ల అప్పలనాయుడు, మండల అప్పలనాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ నాగులపల్లి నారాయణరావు, ప్రసాద్, సత్యనారాయణ వివిధ గ్రామాల తెదేపా నాయకులు మండల వ్యవసాయ శాఖ అధికారి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని కలిసిన డెంకాడ తెలుగుదేశం పార్టీ సీనియర్లు

విశాలాంధ్ర -డెంకాడ: డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో నెల్లిమర్ల నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ని వారి ఇంటి వద్ద ఈరోజు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర్ రావు, డెంకాడ మండలం మాజీ జడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ డెంకాడ మండలం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కాగితాల సత్యనారాయణ రెడ్డి సెక్రటరీ కొయనేని రమణ ఉపాధ్యక్షులు పడాల చిన్నారావు తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సతివాడలో బడికిపోతా ... !

విశాలాంధ్ర -నెల్లిమర్ల: మండలంలోని సతివాడ గ్రామంలో సమగ్రశిక్ష ఆధ్వర్యంలో బడికి పోతా కార్యక్రమం సోమవారం నిర్వహించారు. బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. ఎంఈవోలు సూర్యనారాయణ మూర్తి, విజయ్ కుమార్, ఏఎంవో ప్రసాద్, సీఎంఓ ఆదినారాయణ, సహిత విద్య సహాయ కోఆర్డినేటర్ భారతి, ఎమ్మార్టీలు అప్పలనాయుడు, పురుషోత్తం నాయుడు పాల్గొన్నారు.

ఇద్దరు వ్యక్తులపై గంజాయి కేసు

విశాలాంధ్ర -రామభద్రపురం: ఇద్దరు వ్యక్తులపై సోమవారం గంజాయి కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు. ఆయన వివరాలివి... కృష్ణాజిల్లా నాగాయలంక గ్రామానికి చెందిన పె పూర్ణ కిషోర్, విజయవాడ సిటీ కి చెందిన చీపురుపల్లి ప్రేమ్‌కుమార్, కలిసి కేజీ 200 గ్రాములు గంజాయిను ఒడిస్సా నుండి విజయవాడ బ్యాగులో పట్టుకొని వెళ్తున్నారు. ఆదివారం మధ్యా హ్నం గాంధీ బొమ్మ జంక్షన్ వద్ద ఈ ఇద్దరు వ్యక్తులు అనుమానస్పదంగా సంచరిస్తుండడంతో కొంతమంది వ్యక్తులకు అనుమానం కలిగి స్థానిక పోలీస్ స్టేషన్లో వారిపై సమాచారం ఇచ్చారు. స్థానిక డిప్యూటీ తాసిల్దార్ వ్యక్తులు, స్థానిక పోలీసులు వారి వద్దకు చేరుకొని తనిఖీ చేపట్టగా గంజాయి దొరికిందని ఎస్సై తెలిపారు. వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

శ్రీగాయత్రీమాత వార్షికోత్సవ వేడుకల్లో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర -శృంగవరపు కోట: ఎస్.కోట మండలం, రాజీపేట పరిధిలో గల శంబలనగరి ఆశ్రమంలోని గాయత్రీమాత ఆలయ వారికోత్సవ వేడుకల్లో శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సోమవారం పాల్గొన్నారు. అనంతరం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు జిఎస్ నాయుడు, ఎంపీపీ సంది సోమేశ్వరరావ్, క్లస్టర్ ఇంచార్జ్ లు కాపుగంటి వాసు, ఇందుకూరి శ్రీనురాజు, డోకుల అచ్చింనాయుడు, ఐటిడిపి చెక్కా కిరణ్, సాగర్ కళ్యాణ్, గౌరి నాయుడు, పార్టీ ఉపాధ్యక్షులు పొట్నూరు సాయిరాం, గొంప పోతునాయుడు, రాంబాబు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

వైసీపీకి రొంగలి పోతన్న రాజీనామా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సీనియర్ రాజకీయ నాయకులు రొంగలి పోతన్న సోమవారం ప్రకటించారు. ఈ మేరకు పోతన్న తన రాజీనామా లేఖను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావుకు పంపినట్లు చెప్పారు. తన రాజకీయ గురువు అయిన పెనుమత్స సాంబశివరాజు నేతృత్వంలో 1971లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వాన్ని పొందిన నాటి నుండి నేటి వరకు సుమారు ఐదున్నర దశాబ్దాలకు పైగా రాజకీయ ప్రయాణం కొనసాగించిన ఆయన వ్యక్తిగత కారణాల వలన పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగం, ఎస్సీ సెల్, అనుబంధ సంఘాలు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ 2014కు ముందు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా సేవలు అందించారు. ఎంతో నిరాడంబరమైన జీవితాన్ని గడిపిన పోతన్న కు కనీసం ద్విచక్ర వాహనమైన లేకుండా కాలినడకనే పార్టీ కార్యకలాపాలలో పాల్గొనేవారు. జిల్లాలో రాజకీయ ఉద్దండులైన సాంబశివరాజు నుంచి బొత్స సత్యనారాయణ, మజ్జి శ్రీనివాస్ రావుల సహచర్యంలో పనిచేసిన ఆయన ఏనాడు సంపాదనపరంగా, రాజకీయపరంగా ఎదుగుదలను కోరుకోకుండా నిరాడంబరమైన వ్యక్తిగా జిల్లా ప్రజలందరికీ సుపరిచితుడు.

మంచి విద్యతో అభివృద్ధితో పాటూ సమాజాభివృద్ధి...

జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్ సీఈఓ బొడ్డేటి రాం గోపాల్, జిల్లా మైక్రో ఇరిగేషన్ పీడీ లక్ష్మీ నారాయణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మంచి విద్యను అభ్యసించడం ద్వారానే మీ అభివృద్ధితో పాటు సమాజాభివృద్దీ సాధ్యం అవుతుందని జిల్లా యువజన సర్వీసుల శాఖ, సెట్విజ్ సీఈఓ బొడ్డేటి రాం గోపాల్,జిల్లా మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ పిఎన్‌వి లక్ష్మీ నారాయణ పేర్కొన్నారు.సోమవారం నగరంలోని శ్రీ గౌరీ సేవాసంఘం ఆధ్వర్యంలో సంతపేట, గవర వీధి వద్ద సంఘ కార్యా లయ ఆవరణలో గౌరీబిడ్డలకు అభినందన సత్కార సభ జరిగింది. సంఘం అధ్యక్షులు కాండ్రేగుల శేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్య అతిథులుగా సెట్విజ్ ముఖ్య ప్రణాళికాధికారి బి.రాం గోపాల్, ఏపిఎం ఐపి జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పి ఎన్ వి లక్ష్మీ నారాయణులు పాల్గొని ఈ సంవత్సరం టెన్త్ ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సర పరీక్షల్లో ఉత్తీర్ణులు అయి మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలతో ఘనం గా సత్కరించడంతో పాటు, సమావేశానికి పాల్గొన్న విద్యార్థులకు నోట్ పుస్తకా లను, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యను అభ్యసించడం పట్ల మక్కువను పెంచుకోవాలని చెప్పారు. సంఘానికి సంబందించిన పిల్లలను సమాజంలో ముందు వరుసలో నిలబడే విధంగా తీర్చిదిద్దడానికి ఉమ్మడి కుటుంబంలో పెద్దగా శ్రీ గౌరీ సేవా సంఘం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ముఖ్య నాయకులు కాళ్ళ నాగభూషణరావు, శ్రీగౌరీ మహిళా సంఘం అధ్యక్షు రాలు కనిశెట్టి అమ్మాని,సంఘ ముఖ్య నాయకులు కనిశెట్టి సుధాకర్, మొల్లేటి చిన్నారావు నాయుడు, ఆదారి నగేష్,వెంకట రమణ,మళ్ల రమేష్, కెసిహెచ్‌విప నాయుడు, తదితర నాయకులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

ఇంట్లో ఫ్యానుకి ఉరి వేసుకుని యువకుడు మృతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట మండలం తలారి గ్రామశివారు రెడ్డివాని కళ్లాలకు చెందిన తాటిచెట్ల వెంకట అప్పారావు అను వ్యక్తి ఆదివారం సాయత్రం సుమారు 4గంటల సమయంలో పశువులను తోలుకుని పొలానికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి చూసేసరికి తన పెద్ద కొడుకు తాటిచెట్ల కోటిబాబు (17) అను వ్యక్తి తన ఇంటి గదిలో ప్యానుకు చీర కట్టి మెడకు ఉరి వేసుకుని ప్రాణాలు కోల్పోయాడని ఎస్.కోట పోలీసులు తెలిపారు. మృతుడు ఎస్.కోటలోని భవానీ ఐటీఐలో మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మృతుని తండ్రి వెంకట అప్పారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ గంగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కోటిబాబు మరణానికి కారణాలు తెలియాల్సి ఉంది.

సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేయండి : ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృషిచేసిన తెలుగుదేశం, జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతూ అలాగే ప్రతి నాయకుడు కార్యకర్త సమన్వయంతో పనిచేసే మండలాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కృషిచేయాలని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి సూచించారు. సోమవారం లక్కవరపుకోట మండలంలోని ఎమ్మెల్యే స్వగృహంలో వేపాడ మండల కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఆమె పాల్గొని మాట్లాడారు. ఆత్మీయ సమావేశంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పోతల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: పట్టణంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. పట్టణ సమీపంలోని. బాబా మెట్ట, మూడు లాంతర్లు,ఆర్టీసీ కాంప్లెక్స్, అంబటి సత్రం జంక్షన్ తదితర ప్రాంతాల్లో ఉండే దర్గాల వద్ద సామూహికంగా ముస్లిం సోదరులు బక్రీద్ పర్వది నాన్ని పురస్కరిం చుకొని మత పెద్దలు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించుకున్నారు. ఇస్లాం లో త్యాగం దాన గుణాలకు ప్రత్యేకమైన స్థానము ఉందని ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగనే బక్రీద్ జరుపుకుంటారని పలువురు ముస్లిం సోదరులు తెలిపారు.

టిడిపి కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే కోళ్ళ

విశాలాంధ్ర-వేపాడ: లక్కవరపుకోట మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త తూర్పాటి అప్పలరాజు గత పది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కాలికి గాయం అయింది. విషయం తెలుసుకున్న శృంగవరపుకోట ఎమ్మెల్యే కుమారి కార్యకర్తని పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటానని ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అలాగే ఎల్ కోట మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాద్ రాజేష్ తన వంతు సాయంగా రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కోట మండల పార్టీ అధ్యక్షులు జి ఎస్ నాయుడు,వేపాడ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, డోకుల అచ్చెం నాయుడు తదితర్లు పాల్గొన్నారు.

ప్రతీ రైతుకు విత్తనాలను అందిస్తాం

ఎంఎస్ఎంఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్

రాయితీ విత్తన పంపిణీని ప్రారంభించిన మంత్రి

విశాలాంధ్ర-గజపతినగరం: ప్రతీ రైతుకు విత్తనాలను అందేలా చేస్తామని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్ఆర్ఐ వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. రైతులకు రాయితీపై వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గజపతినగరం మార్కెట్ యార్డులో ఆయన సోమవారం ప్రారంభించారు. నియోజకవర్గానికి చెందిన పలువురు రైతులకు 1121 రకం వరి విత్తనాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ, రైతులు విత్తనాలకోసం ఎటువంటి ఇబ్బందీ పడకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులందరికీ విత్తనాలను అందిస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతులకు సైతం విత్తనాలను అందించేందుకు కృషి చేస్తామన్నారు. జిల్లా అవసరాలకు సరిపడేవిధంగా విత్తనాలను సమకూర్చాలని వ్యవసాయ శాఖను కోరారు. ఎరువులు, యూరియా కూడా పంపిణీకి సిద్దంగా ఉందని, అవసరమైన వారు వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి రైతుకు మంచి జరగాలని, పండించిన పంటకు తగిన ఆదాయం రావాలని ఆకాంక్షించారు. వర్షాలు కురుస్తున్నాయని, వాతావరణం వ్యవసాయానికి అనుకూలంగా మారిందని చెప్పారు. తాను మంత్రిగా పాల్గొన్న తొలి కార్యక్రమం రైతులకు మేలు చేసే కార్యక్రమం కావడం పట్ల మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను తెలుసుకొని, వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జిల్లా వ్యవసాయాధికారి విటి రామారావు మాట్లాడుతూ, జిల్లాలో పంటల పరిస్థితిని వివరించారు. గత ఏడాది సుమారు 40వేల క్వింటాళ్ల విత్తనాలను రాయితీపై అందజేశామని తెలిపారు. ఈ ఏడాది 46వేల క్వింటాళ్లు అవసరమని గుర్తించామని, దీనిలో 32వేల క్వింటాళ్లు రైతు భరోసా కేంద్రాల్లో పంపిణీకి

సిద్దంగా ఉంచామని, ఇప్పటికే సుమారు 7వేల క్వింటాళ్ల పంపిణీ జరిగిందని తెలిపారు. అదేవిధంగా సుమారు 23 వేల క్వింటాళ్ల ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని జెడిఏ తెలిపారు. గజపతినగరం ఏడిఏ కె.మహ రాజన్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో విత్తనాలు, ఎరువుల అవసరాలు, నిల్వ తదితర అంశాలను వివరించారు. రైతులు ఒన్ బి తీసుకువెళ్లి రాయితీపై విత్తనాలను పొందవచ్చునని, అదేవిధంగా కౌలు రైతులు సైతం తమ కౌలు గుర్తింపు కార్డుల ఆధారంగా రాయితీ విత్తనాలను పొందే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఆర్‌డిఓ ఎ.సాయిశ్రీ, విజయనగరం ఏడిఏ నాగభూషణం, నియోజకవర్గ పరిధిలోని రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు, పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సెలవు దినాల్లో సత్యసాయి జూనియర్ కాలేజీలో తరగతులు..

సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-బొబ్బిలి: సెలవు దినాల్లో విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్న సత్యసాయి జూనియర్ కాలేజి యాజమాన్యంపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం సెలవు ప్రకటించిన రోజుల్లో తరగతులు నిర్వహించడం ప్రభుత్వ విద్యా నిబంధనలకు వ్యతిరేకమని అయినా కూడా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తూట్లు పొడిచిన యాజమాన్యంపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తరగతులు నిర్వహించడంపై విద్యార్థులు విద్యార్థి జేఏసీ నాయకుల్ని కళాశాలకు వెళ్లి అడగడంతో తరగతులకు సెలవు ఇచ్చారు ఆదివారం సెలవు దినాలు కూడా తరగతులు నిర్వహిస్తున్నట్టు విద్యార్థులు తెలియజేశారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అనిల్ కార్తీక్ వెంకటరమణ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు త్వరితగతిన ఇచ్చే ఏర్పాటు చేయండి

లోక్‌సత్తా పార్టీ విజ్ఞప్తి

విశాలాంధ్ర-బొబ్బిలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి వారి నివాసం కోసం ఏర్పాటుచేసిన టిడ్కో ఇళ్లను సాధ్యమైనంత తొందరగా పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కొత్త ప్రభుత్వానికి లోక్ సత్తా పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకుల దామోదర రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ 2014 నుండి 19 వరకు మధ్యలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు పేద, మధ్య తరగతి వారి నివాసం కోసం ఈ టిడ్కో ఇళ్ల పథకం ప్రవేశ పెట్టారు. అందులో భాగంగా బొబ్బిలి మునిసిపాలిటీ పరిధిలోని రామన్నదొర వలస దగ్గర 35 బ్లాకులలో 1680 ప్లాట్లు మంజూరు చెయ్యగా ఇందులో 26 బ్లాకులలో 1280 ప్లాట్లు పూర్తి అయ్యాయి. ఎన్నికల ముందు అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లబ్దిదారులకు అప్పగించాలని ప్రయత్నించగా కనీస మౌళిక సదుపాయాలు లేవని లబ్దిదారులు తిరస్కరించారు. ఐదు సంవత్సరాల కాలంలో ఈ టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వకపోవడం గత ప్రభుత్వ వైఫల్యం అని స్పష్టంగా చెప్పవచ్చు అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఇక్కడ పరిస్థితి గమనిస్తే ఈ గృహ సముదాయాలకు కనీస మౌళిక సదుపాయాలు లేవు. రహదారులు, కాలువలు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలి. విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసారు గాని ఇళ్లకు ఇవ్వలేదు. బొబ్బిలి పట్టణం నుండి ఈ గృహ సముదాయానికి వెళ్ళడానికి సరియైన రహదారి సౌకర్యం లేదు. మునిసిపల్ చెత్తశుద్ధి పార్క్ నుండి వెళ్లడానికి రహదారి చాలా దారుణంగా ఉంది. వర్షాలు పడితే అస్సలు వెళ్లలేని పరిస్థితి. పారిశ్రామిక వాడ నుంచి బీటీ రహదారి వేస్తామని గతంలో హామీ ఇచ్చారు, అదీ అమలు కాలేదు. ఈ టిడ్కో ఇళ్ల కోసం పేద, మధ్య తరగతి వారు తమకు సొంత ఇల్లు వస్తుందనే ఆశతో అప్పులు చేసి మరీ డబ్బులు కట్టారు, అయినా వారికి ఇంత వరకూ ఇళ్లు అప్పగిం చకపోవడం చాలా బాధాకరం. ఇప్పటికే చాలా మంది లబ్దిదారులకు బ్యాంకు అధికారులు వాయిదా సొమ్ము కట్టమని అడుగుతున్నారు. మరికొంతమందికి వారి ఖాతాల నుండి బ్యాంకు వారే రికవరీ చేసేస్తున్నారు. ఈ టిడ్కో ఇళ్ల సమస్య గురించి గత ప్రభుత్వ హయాంలో పాలకులకి, అధికారులకి ఎంత మొర పెట్టుకున్నా ఐదు సంవత్సరాల కాలయాపన చేసారే తప్పా ఇళ్లు మాత్రం పూర్తి చెయ్యలేకపోయారు. ప్రస్తుతం కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కూటమి వారు ఈ టిడ్కో ఇళ్లను సాధ్యమైనంత తొందరగా పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అప్పజెప్పాలని లోక్ సత్తా పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాను అని దామోదర రావు అన్నారు. అలాగే కొంత మంది లబ్దిదారులు తమకు వచ్చిన టిడ్కో ఇళ్లు రద్దు చేసుకుని జగనన్న ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకున్నారు. వారికి టిడ్కో ఇళ్ల కోసం కట్టిన డబ్బును తిరిగి ఇస్తాం అని అధికారులు అన్నారు. ఆ డబ్బులు ఇంత వరకూ ఇవ్వలేదు. సరియైన సమాధానం లేదు. అసలు ఆ డబ్బులు ఏమయ్యాయో కూడా తెలియని పరిస్థితి. ప్రస్తుత కొత్త ప్రభుత్వం ఈ టిడ్కో ఇళ్ల మీద సమగ్ర నివేదిక తెచ్చుకుని ఆ తర్వాత సరియైన కార్యాచరణ రూపొందిస్తే బాగుంటుందని మా లోక్ సత్తా పార్టీ తరపున సలహా సూచనల అని అన్నారు.

రామ మందిర నిర్మాణానికి మాజీ ఎంపీపీ రౌతు లక్ష విరాళం

విశాలాంధ్ర-చీపురుపల్లి: గరివిడి మండలం మందిం వలస గ్రామంలో నూతనంగా నిర్మించుచున్న రామ మందిర నిర్మాణ పనులకు సోమవారం చీపురుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ,మండల అధ్యక్షులు రౌతు కాము నాయుడు. చీపురుపల్లి మండల మాజీ ఎంపీపీ రౌతు కాంతమ్మ లు లక్ష రూపాయలు నగలను విరాళంగా అందించారు. మందిరవలస గ్రామ వాస్తవ్యులైన తెలుగుదేశం నాయకుడు ఆ గ్రామ సర్పంచ్ కోరాడ రామారావు కి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు . తెలుగుదేశం పార్టీ చీపురుపల్లి మండల అధ్యక్షుడు రౌతు కా ము నాయుడు టౌన్ పార్టీ ప్రెసిడెంట్ రౌతు నారాయణ రావు లు మంత్రివర్గ గ్రామ నాయకుడు కోరాడ రామారావు మరియు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కు నగదును అందజేశారు. ఈ కార్యక్ర మమ్ లో కోరాడ శ్రీను మహంతి సూర్యారావు లుకలాపు సాధు నాయుడు, సనపతి శ్రీను మీసాల లక్ష్మణరావు బూరడా కృష్ణ మరియు తెలుగుదేశం పార్టీ 20 వ వార్డ్ మెంబర్ రౌతు షణ్ముఖ రావు తదితరులు పాల్గొన్నారు.

130 కి పైగా ప్రాంతాల్లో అమేజాన్ ఫ్రెష్ కార్యకలాపాలు

విశాలాంధ్ర-విజయనగరం: పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యా వసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130 కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. అమేజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హెూషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరి తమైన డీల్స్ పొందుతారన్నారు. అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం అన్నారు. కస్టమర్స్ కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామన్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.

అయ్యప్ప ఆలయానికి రూ.50వేల విరాళం

విశాలాంధ్ర-చీపురుపల్లి: నూతనముగా చీపురుల్లిలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప ఆలయమునకు చీపురుపల్లి కి చెందిన శ్రీ వైకుంఠం ఇందిరా కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణమునకు 50 వేల 116 రూపాయలు విరాళాన్ని అందించారు.. సోమవారం స్థానిక ఆలయ నిర్మాణ ప్రాంగణం వద్ద ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు అప్పికొండ ఆదిబాబు, గంట్యాడ విష్ణుమూర్తి, ఎస్ వి జి శ్రీనివాసరావు, దాసరి రవి లకు 50,,116/- అక్షరాలా ఏబై వేల నూటపదహారు రూపాయలు నగలను అందజేశారు.

ముస్లిం సోదర సోదరీమణులకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామమల్లిక్ నాయుడు బక్రీద్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-చీపురుపల్లి: స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగనిరతిని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్యఉద్దేశం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు అన్నారు. స్థానిక మసీదులో బక్రీద్ సందర్భంగా జరిగిన ప్రత్యేకప్రార్థనలో కిమిడి రామ్ మల్లిక్‌నాయుడు శుభాకాంక్షలు తెలియ చేశారు. యువనాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్‌నాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గుణాల కన్నా దానగుణమే ఉత్తమమన్నది బక్రీద్ సారాంశమని, పండుగ సందర్భంగా ఖుర్బానీ ద్వారా పేదలకు ఆహారం వితరణగా ఇస్తారన్నారు. హజ్రత్ ఇబ్రహీం త్యాగ నిరతిని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులు అందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. త్యాగగుణాన్ని ప్రబోధించే బక్రీద్ పండుగని స్ఫూర్తిగా తీసుకుని సమైక్యతను, సమానత్వాన్ని సాధిద్దాం అని రామ మల్లిక్ నాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు రౌతు కామనాయుడు చీపురుపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు రౌతు నారాయణరావు ఆర్ఈసిఎస్ మాజీ చైర్మన్ దన్నాన రామచంద్రుడు జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ విసినిగిరి శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ హారతి సాహూ సబ్బి సోనియా గడే సన్యాస అప్పలనాయుడు వలి రెడ్డి శ్రీరాములు నాయుడు పాల్గొన్నారు.

వరుణుడి కరుణతో ఖరీఫ్ దుక్కులు

విశాలాంధ్ర-వంగర : మృగశిర కర్తులు రావటం, రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించటంతో ఇటీవల వరుసగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలకు గ్రామాల్లో రైతులు ఖరీఫ్ దుక్కులను జోరుగా ప్రారంభించారు. వర్షాలకు పొలాల్లో గల కుంటల్లో నీరు చేరడంతో ఒకవైపు నారుమళ్లను సిద్ధం చేస్తున్నారు.మరోవైపు పంటపొలాలు మొత్తం ట్రాక్టర్‌లతో ఖరీఫ్ కు అవసరమైనదుక్కులు జోరుగా సాగుతున్నాయి. ఆర్‌బికెల ద్వారా రైతులకు రాయితీపై విత్తనాలను ప్రభుత్వం సమకూర్చటంతో విత్తనాల కోసం రైతులు ఆర్బికేలవద్దకు వెళ్లి విత్తనాలుతెచ్చుకుంటున్నారు. ఖరీఫ్ సీజన్లో రైతులకు పంపిణీ చేసేందుకు వరి విత్తనాలను (అపరాలు, చోడి, వేరుశనగ, వరి) రాయితీపై ఆర్‌బికెల వద్ద రైతులకు అందించేందుకు సిద్ధం చేశామని వ్యవసాయాధికారి చెప్పారు. మండలంలో రైతులకు రాయితీపై సరఫరా చేస్తు న్నట్టుతెలిపారు. రాబోయే ఖరీఫ్‌లో సుమారుగా 13వేల ఎకరాల్లో సాగుకు సిద్ధం కాగా, ఇందుకు అవసరమైన వరివిత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. మండలంలో వంగర, ఎం.సీతారాంపురం, మద్దువలస, తలగాం, రాజులగుమ్మడ, వీవీ అర్వేట, కొప్పరవలస, కొండచాకరాపల్లి, కొప్పర, మద్దు వలస, బాగింపేట, శ్రీహరిపురం, అరసాడ, మరువాడ, కొనంగిపాడు, తదితర19 అర్ బీకే కేంద్రాలు వద్ద విత్తనాలుసిద్ధం చేశారు. వ్యవసాయసహాయకులు విత్తనాలకు అవసరమైన రైతులను గుర్తించినట్టు తెలిపారు. ఈ ఏడాది 1064, 1121, సోనామసూరి సాంబ మసూరి రకాల విత్తనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. భూమిలో సారాన్ని పెంచేందుకు పచ్చిరొట్ట, జీలుగు, కట్టే విత్తనాలను పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు సిద్ధం చేశారు.

మంత్రిని కలిసి నియోజకవర్గ సమస్యలు వివరించిన జనసేన నేత వబ్బిన..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్రమంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని జనసేన నాయకులు వబ్బిన సన్యాసినాయుడు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులుగా గెలుపొంది మంత్రి పదవి చేపట్టిన కొండపల్లి శ్రీనివాస్ కి ఎస్.కోట నియోజకవర్గంలో పరిష్కరించాల్సిన సమస్యలను జనసేన నియోజకవర్గ సీనియర్ నాయకుడు వబ్బిన సన్యాసినాయుడు, జన సైనికులు వివరించారు.

షుగర్ వ్యాధి పట్ల ప్రజలకు అప్రమత్తత అవసరం

డాక్టర్ జిలాని భాష

విశాలాంధ్ర-మెంటాడ:: గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలు షుగర్ వ్యాధి పట్ల తప్పక అప్రమత్తంగా ఉండాలని, తద్వారా ఆరోగ్యం కుదుటపడే అవకాశం ఉందని డాక్టర్ జిలానీ బాషా తెలిపారు. ఈ సందర్భంగా వారు జాతీయ మధుమేహ వ్యాధి వారోత్సవాలు సందర్భంగా వాళ్ళ విషయాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధుమేహం (షుగర్ వ్యాధి) వయసుతో నిమిత్తం లేకుండా అందరికీ ఆ వ్యాధి వస్తుంది అన్నారు. యుక్త వయసులో ఉన్న వారిలో ఎక్కువగా ఈ వ్యాధి ప్రభావం చూపుతుందని, మధుమేహ సమస్యల నివారణకు అధిక ప్రమాద జనాభాలో రక్తంలో చక్కెరలను క్రమం తప్పకుండా పరీక్షించడం చాలా ముఖ్యమన్నారు. మధుమేహం యొక్క లక్షణాలు అస్పష్టంగా ఉంటాయని, జీవన శైలిలో మార్పులు చేయాలని, జాగింగ్,ఆటలు ఆడటం మితమైన తీవ్రతతో కూడిన వ్యాయామం చేయాలని తెలిపారు. మనిషి రక్తంలో గ్లూకోస్ శాతం సాధారణ కన్నా ఎక్కువగా ఉండే స్థితిని మధుమేహ వ్యాధి (డయాబెటిస్) అని అంటారని తెలిపారు. ఈ వ్యాధి అనేక రకాలుగా ఉంటుందని టైప్ వన్ డయాబెటిస్, టైప్ టు డయాబెటిస్, గర్భిణీ స్త్రీలలో డయాబెటిస్, ఇతర కార్యాలయం వల్ల వచ్చే దయా బే టిష్ ఉంటాయన్నారు. ఈ వ్యాధి శరీరంలో ఉన్నప్పటికీ దాని లక్షణాలు బయటపడడానికి కొన్నిసార్లు దాదాపు 5 సంవత్సరాల పైనే పట్టవచ్చునని తెలిపారు. కావున లక్షణాల కోసం ఎదురు చూడకుండా అప్పుడప్పుడు రక్తంలో గ్లూకోస్ పరీక్షలు చేయించుకోవడం చాలా మంచిది అని తెలిపారు. తద్వారా ముందుగానే డయాబెటిస్ ను గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. ఈ వ్యాధి ఉన్నవారు ఆహారం పట్ల సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని సిరంజి ద్వారా, పెన్ ద్వారా లేక పంపు ద్వారా వేసుకోవాల్సి ఉంటుందని స్వయంగా వేసుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. ప్రతినెల వైద్యున్ని సంప్రదించాలని, అవసరమైతే ఫోన్ ద్వారా అయినా కూడా సంప్రదించి బీపీ చెక్ చేయించుకోవాలని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలలో ఎక్కువ దప్పిక, ఎక్కువ ఆకలి, ఎక్కువ మూత్ర విసర్జన, బరువు తగ్గడం లాంటివి అని తెలిపారు. ఇన్సులిన్ వాడకపోతే డయాబెటిస్ లో కిటో ఆసిటోసిస్ అనే ప్రమాదకర స్థితి ఏర్పడుతుందని తెలిపారు. సాధారణంగా 45 సంవత్సరాలు పైబడిన వారిలో గాని, అంతకన్నా చిన్నవయసులో కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అవసరమైన సమయాలలో తప్పక అనుకూలమైన ఆసుపత్రిలో రక్తపరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ వ్యాధి ఉన్నవారు ఆహారాన్ని ఒకే మారుకా కుండా పలుమార్లుగా విభజించుకొని భుజించాలని తెలిపారు. బ్రేక్ ఫాస్ట్ ను రెండు సమాన భాగాలుగా రెండు గంటలు తేడాతో కూడా భుజించ వచ్చునని తెలిపారు. మహిళల్లో గర్భం దాల్చిక ముందే డయాబెటిస్ ఉంటే, గర్భంరాక మునుపే రక్తంలో గ్లూకోజులు నియంత్రణలో ఉంచుకోవాలని తెలి పారు. మూత్రపిండాలు, కన్ను, రెటీనా, రక్తపోటులు పరీక్షించుకోవాలని, ఒకవేళ రెటీనోపతి పెరిగే అవకాశం ఉన్నందున తరచూ రెటీనా పరీక్షలు కూడా చేయించుకోవాలని తెలిపారు. కావున ప్రజలు పై విషయాలను తప్పక పాటించి ఆరోగ్యాన్ని పదిలంగా చేసుకోవాలని తెలిపారు.

తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి మొక్కులు చెల్లించిన మన్నెపూరి, సరిది

విశాలాంధ్ర-చీపురుపల్లి: దేశంలో 3వ సారి నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా, రాష్టంలో చంద్రబాబు నాయుడు 4వ సారి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా అదేవిధంగా విజయనగరం పార్లమెంట్ బిజెపి అధ్యక్షులు నడుకుదుటి ఈశ్వర్ రావు నీ ఎచ్చెర్ల నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా గజపతినగరం నుండి కొండపల్లి శ్రీనివాస్‌ని ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో చీపురుపల్లి ఎమ్మెల్యే కళావెంకటరావు ను ప్రజలు గెలిపించినందుకు గాను బిజెపి నాయకులు మన్నెపురి శ్రీనివాసరావు, సరిది దుర్గాప్రసాదులు శ్రీ తిరుపతి తిరుమల వెంకన్న స్వామికి ముక్కులు చెల్లించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో యువతని అభివృద్ధి పథంలో నడిపించేటువంటి ఎంఎస్ఎంఈ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పైన పేర్కొన్న వారికీ కలియుగ ప్రత్యక్ష దైవం ఏడుకొండల వెంకన్న స్వామి శ్రీవారు మరింత దైవ శక్తిని అనుగ్రహించాలని అలిపిరి నుంచి తిరుమలకు గజపతినగరం, చీపురుపల్లి బీజేపీ కార్యకర్తలుతో కలిసి, మోకాలి పర్వతము నందు 108 మెట్లు మోకాలి యాత్ర చేసి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించు కున్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం చీపురుపల్లి నియోజకవర్గాలకు చెందిన భారతీయ జనతా పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సత్యనారాయణ స్వామి ఆలయంలో వ్రతాలు

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలంలోని చిన్న అన్నవరం శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిలో ఆలయంలో సోమవారం సామూహిక వ్రతాలు నిర్వహించారు. ఏకాదశి పర్వదినం సందర్భంగా స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. పదులు సంఖ్యలో దంపతులు వ్రతంలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త కొండేటి సురేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

రాజీపేట శంబల నగరి ఆశ్రమంలో ఘనంగా గాయత్రీమాత జయంతి వేడుకలు

- వేయిమంది మహిళలకు తాంబూలాలు

- విజయవంతంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలోని శంబలనగరి ఆశ్రమంలో శ్రీగాయత్రీమాత జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ధ్యానం అమ్మ లక్ష్మి ఎమ్మెల్యేకు గాయత్రీమాత వస్త్రం అందజేసి సత్కరించారు. ఈమె వెంట మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు, ఎంపీపీ సోమేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి, మండల ఉపాధ్యక్షురాలు ఇందుకూరి సుధారాజు, పార్టీ నేతలు ఇందుకూరి శ్రీనివాసరాజు, కిరణ్, వాసు, సాయిరాం తదితరులు పాల్గొన్నారు. కాగా గాయత్రీ మాత జయంతి సందర్భంగా ఆశ్రమంలో 1,000మంది మహిళలకు జాకెట్టు ముక్క, గాజులు, పసుపు, కుంకుమ తాంబూలం

అందజేశారు. తెలంగాణా రాష్ట్రం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమసాగర్రావు సతీమణి సురేఖ చేతులు మీదుగా మహిళలకు తాంబూలం అందించారు. అనంతరం కరోనా వైరస్ దుష్పలితాల నివారణకు తీర్థం పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆశ్రమంలో శ్రీసత్యసాయి ట్రస్టు యూనివర్సిల్ వెల్ఫేర్, శ్రీసత్యసాయి దివ్యామృతం, విశాఖపట్నంలోని మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ స్క్రీనింగు పరీక్షలు, గర్భకోశ, సాధారణ, దంత వైద్య చికిత్సా శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. 200మంది రోగులకు చికిత్సలు అందించారు.

అన్నదాత సుఖీభవ ఆశ్రమం లో అన్నదానం



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ప్రముఖుల పుట్టినరోజు వేడుకలు అనాదాశ్రమాలలో నిర్వహించడం సాంప్రదాయమని పట్టణంలోని కనపాకకు చెందిన అన్నదాత సుఖీభవ అనాధాశ్రమం నిర్వాహకురాలు కాంచన పేర్కొన్నారు. రాజమండ్రి దగ్గర వేమగిరికి చెందిన కొప్పు శెట్టి నాగేశ్వరరావు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని అన్నదాత సుఖీభవ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విజయనగరం పట్టణంలోని రెడ్ క్రాస్ నిరాశ్రయుల షెల్టర్, కణపాక మర్రి చెన్నారెడ్డి కాలనీ లో ఉన్న అన్నదాత సుఖీభవ ఆశ్రమం లో అన్నదానం నిర్వహించారు. ఆశ్రమం లోని పిల్లల మధ్య కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ సంస్థ నిర్వాహకురాలు కాంచన మాట్లాడుతూ అనాధల మధ్య ప్రముఖుల పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకుని వారికి అన్నదానం చేయడం సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చినట్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ అన్నదానం అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు బిస్కెట్లు, కేకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అనాధాశ్రమం పిల్లలతో పాటు స్థానికులు పాల్గొన్నారు.

చింతపల్లి సముద్రంలో ముస్లిం యువకుడు అదృశ్యం

విశాలాంధ్ర-పూసపాటిరేగ: బక్రీద్ పర్వదినం వలన ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఎనిమిది మంది ముస్లిం యువకులు చింతపల్లి సముద్రంలో స్నానానికి వెళ్లారు. మధ్యాహ్నం ఒంటిగంటన్నర సమయంలో ఎనిమిది మందిలో ఒకరైన అబ్దుల్ కలాం మాలిక్ అనే యువకుడు అదృశ్యమ య్యాడు. మిగిలినవారు తీర ప్రాంతం అంతా వెతికి స్థానిక పోలీస్ స్టేషన్ కి మెరైన్ పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించారు. అదృశ్యమైన వ్యక్తితో పాటు మిగిలిన ఏడుగురు తెలంగాణ రాష్ట్రానికి జనగామ గ్రామానికి చెందినవారు స్థానిక పైడిభీమవరం లో ఉద్యోగరీత్యా ఇక్కడ నివసిస్తున్నారు . వెంటనే స్థానిక ఎస్సై సన్యాసి నాయుడు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

మంత్రి కొండపల్లికి అభినందనలు తెలిపిన విసినిగిరి

విశాలాంధ్ర-గజపతినగరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గానికి విచ్చేసిన గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ గారినీ గౌరవపూర్వకంగా కలసిన చీపురుపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీవిసినిగిరి శ్రీనివాసరావు జనసేన పార్టీ సీనియర్ నాయకులు దంతులూరి రమేష్ రాజు, నర్సింగ్ రావు అట్టాడ కనకం నాయుడు తదితరులు కలిసి గౌరవ మంత్రివర్యులును శాలువాతోసత్కరించి కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ మా జిల్లాలో యువ నాయకులైన శ్రీనివాస్ కి మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకి అదేవిధంగా జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకున్నారు.